@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం 22, డిసెంబర్ 2023 | పేజీలు: 04

# విద్యుత్ అక్రమాలపై వాడీవేడీ చర్చ

## శ్వేతపత్రం విడుదల చేసిన భట్టి

- అప్పులు చేసి ఆస్తులు పెంచామన్న జగదీశ్ రెడ్డి
- గత ప్రభుత్వం తీరుపై మండిపడ్డ అధికార పక్షం
- ప్లాంట్ల పేరుతో దోపిడీ చేశారని కోమటిరెడ్డి ఆరోపణలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ అక్రమాలపై వాడీవేడీ చర్చ సాగింది. వాదోపవాదాలు సాగాయి. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై విపక్ష సభ్యులు విమర్శలు సంధించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ ప్రాంభం కాగా, మాజీమంత్రి జగదీశ్ రెడ్డి గత నిర్ణయాలను సమర్థించుకున్నారు. అయితే రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఏ రంగం అభివృద్ధి చెందాలన్న విద్యుత్ అవసరమని.. అలాంటి విద్యుత్ ఉత్పత్తి, ధీంట్లో ఇబ్బందులపై రాష్ట్ర ప్రజలకు వాస్తవ మిగతా 2లో..

# తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ నెల 9వ తేదీన అసెంబ్లీ ప్రారంభమైంది. మొత్తం ఆరు రోజుల పాటు శాసనసభ సమావేశాలు కొనసాగాయి. ఈ ఆరు రోజుల్లో 26 గంటల 33 నిమిషాల పాటు సమావేశాలు కొనసాగినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. 19 మంది ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఈ సభలో రెండు అంశాలపై స్వల్పకాలిక చర్చలు జరిగాయి. డిసెంబర్ 21వ తేదీన నాటికి సభలో కాంగ్రెస్‌కు 64, బీఆర్ఎస్‌కు 39, బీజేపీకి 8, ఎంఐఎం 7, సీపీఐ తరపున ఒక ఎమ్మెల్యే ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన తొలి శాసనసభ సమావేశం ఇది. 20న ఆర్థిక పరిస్థితి, 21, విద్యుత్ రంగంపై శ్వేతపత్రాలను ప్రభుత్వం విడుదల చేసింది. దీనిపై సుదీర్ఘంగా చర్చ సాగింది. చివరి రోజు విద్యుత్‌పై వాడీవేడి చర్చ సాగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ బకాయిలు చెల్లించని వాటిలో సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 3

### విద్యుత్ అంశంపై సభలో వాడీవేడీగా చర్చ


### పరస్పర విమర్శలు చేసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్..



# విద్యుత్ సంస్థపై ప్రభుత్వం శ్వేతపత్రం

- సభలో ప్రవేశ పెట్టిన డిప్యూటీ సిఎం భట్టి
- విద్యుత్ రంగంలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణ
- సభలో ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి
- యాదాద్రి, భద్రాద్రి,ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై విచారణ

2



# తెలంగాణలో పెరిగిన చలి

- వృద్దులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలి
- వీలైనంత వరకు ఆరుబయట తిరగరాదు
- కరోనా వ్యాప్తితో వైద్యుల హెచ్చరిక

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, డిసెంబర్21:


తెలంగాణ సహా ఇతర ప్రాంతాల్లోనూ చలి విజృంభిస్తోంది. చలి పంజా విసురుతున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు వీలైనంత మేర సాయంత్రం, ఉదయం ఆరుబయట తిరగ కూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. జాగ్రత్తలు పాటిస్తే ఏం కాదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతు సమస్యలు పెరుగుతున్న తరుణంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడంతో ప్రజల్లోనూ తీవ్ర ఆందోళన నెలకొంది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కారణంగా కేసులు పెరుగుతున్నాయని, మిగతా 2లో..

# జెఎన్-1 ఉధృతం

- అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చరిక
- ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశాలు
- తెలంగాణలో తాజాగా 6 కేసులు నమోదు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

తెలంగాణలో జెన్ 1 వేరియంట్ తో కూడిన కరోనా కేసులు పెరుగుతూ ఉన్నాయి. గత 24 గంటల్లో 6 కొత్త కేసులు నమోదైనట్లుగా తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. 925 కరోనా పరీక్షలు చేసినట్లుగా హెల్త్ బులెటిన్ లో వివరించింది. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కరోనా కేసుల సంఖ్య 19కి చేరింది. గత 24 గంటల వ్యవధిలో ఈ వైరస్ నుంచి ఒకరు మిగతా 2లో..




# యధావిధిగా సింగరేణి ఎన్నికలు

- ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన హైకోర్టు

వివరాలు 03లో..

# దమ్ముంటే గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు చేపట్టండి



- ఇష్టం వచ్చినట్లు మాట్లాడం కాదు..
- అసెంబ్లీలో విద్యుత్ చర్చలో కెటిఆర్ సవాల్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

దేశంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం సఫలమైందా..చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ డిమాండ్ చేశారు. ఎక్కడా విజయవంతం అయిన దాఖలాలు లేవని అసెంబ్లీలో విద్యుత్ స్వల్పకాలిక చర్చ సందర్భంగా అన్నారు. నేదునూరులో గ్యాస్ అలాకేషన్ అయిందా? ఆనాడు యూపీఏలో జైపాల్ రెడ్డి పెట్రోలియం శాఖ మంత్రిగా ఉండి, గ్యాస్ అలాకేషన్ చేయలేదు. గ్యాస్ అలొకేషన్ చేయలేదు కాబట్టి ఆ రెండు ప్రాజెక్టులు టేకాఫ్ కాలేదు. మీ ప్రభుత్వంలో ఇప్పుడు టేకాఫ్ చేయండని డిమాండ్ చేశారు. మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

నేటి ఫోకస్ న్యూస్
శనివారం 16, డిసెంబర్ 2023

## విద్యుత్ సంస్థపై ప్రభుత్వం శ్వేతపత్రం

## విద్యుత్ అక్రమాలపై వాడీవేడీ చర్చ..

- సభలో ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి
- విద్యుత్ రంగంలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణ
- సభలో ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి
- యాదాద్రి, భద్రాద్రి,ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై విచారణ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వరుసగా రెండోరోజు విద్యుత్ సంస్థపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క దీనిని ప్రవేశ పెట్టగా సభలో వాడీవేడీ చర్చ సాగింది. విద్యుత్ రంగంపై ప్రభుత్వం స్వల్పకాలిక చర్చను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. 30 పేజీల శ్వేతపత్రాన్ని సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా, ఉత్పత్తి గురించి తెలియజేయాలనే శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి నమ్మకమైన విద్యుత్ సరఫరానే వెన్నెముక అన్నారు. రవాణా, సమాచార రంగాలకు మనుగడకు విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రజల నాణ్యమైన జీవనశైలి సూచించేది కూడా విద్యుతేనని చెప్పారు.ప్రభుత్వం తీరును ఎండగడుతూనే గతంలో ఎలా విద్యుత్‌ను సరఫరా చేశామో అని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో గత ప్రభుత్వం అనవసరంగా అప్పులు చేసి సంస్థను నష్టాల్లోకి పూడుకుపోయేలా చేసిందని ప్రకటించింది. దీంతో విద్యుత్‌పై జ్యుడిషియల్ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ జరుగగా.. విద్యుత్‌పై మూడు అంశాలపై విచారణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ఎదురుదాడి చేసినం అని అనుకుంటున్నారని.. తొమ్మిదిన్నర ఏళ్లలో వాస్తవాలను సభ ముందు గత ప్రభుత్వం పెట్టలేదన్నారు. విద్యుత్ శాఖను స్కాన్ చేసి వాస్తవాలను సభ ముందు పెడుతున్నామని తెలిపారు. గత పాలకులు వాస్తవాలను హుందాగా ఒప్పుకోవాలన్నారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. విద్యుత్ శాఖలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాన్ని టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నారని.. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంపై ఆనాడే తాము పోరాటం చేస్తే మార్షల్‌తో సభ నుంచి బయటకు పంపారన్నారు. ఛత్తీస్‌గడ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెప్తే ఆ ఉద్యోగికి డిమోషన్ ఇచ్చి మారుమూల ప్రాంతాలకు పంపారన్నారు. ఛత్తీస్‌ఘడ్ 1000 మెగావాట్ల ఒప్పందం చేసుకున్నారన్నారు. రూ.1362 కోట్ల భారం ఈ ఒప్పందం వల్ల ప్రభుత్వంపై భారం పడిందని తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తామని సీఎం తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు కాలం చెల్లిన సంస్థతో ఒప్పందం చేసుకున్నారన్నారు.

(మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితులు తెలియాలనే ఆలోచనతో శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పురోగతి, అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి, సేవారంగం అభివృద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నెముకని అన్నారు. వైద్య రంగంలో అత్యవసర సేవలకైనా, రవాణా, సమాచార రంగాల మనుగడకైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజల నాణ్యమైన జీవన శైలిని సూచించేది కూడా విద్యుత్ అని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తంగా చూస్తే ఆర్థిక, నిర్వాహణ పరంగా విద్యుత్ రంగం పరిపుష్టిగా ఉండడం రాష్ట్ర మనుగడకు చాలా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి జెన్‌కోలో విద్యుత్ సామర్థ్యం 4,365.26 మెగావాట్లుగా ఉందిని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు కన్నా చాలా ముందు గానే.. ఆనాటి నాయకుల ముందు చూపుతో తెలంగాణలో 2,960 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలకు అవసరమైన ప్రణాళిక పనులు చేపట్టారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్పతి ప్రారంభించిన కొత్త విద్యుత్ కేంద్రాలే తర్వాత కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం రూపకల్పన సమయంలోనే విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి అదనంగా 18 వందల మెగావాట్ల విద్యుత్ వచ్చే విధంగా యూపీయే ప్రభుత్వం సోనియాగాంధీ నాయత్వంలో ప్రత్యేక నిబంధన చట్టంలో రూపొందించడం జరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టి పూర్తి చేసింది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ మాత్రమేనని ఈ ప్రాజెక్టులో ప్రమాణాలకు విరుద్ధంగా సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించటం వల్ల పెట్టుబడి వ్యయం భారీగా పెరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వ్యయంలో కేవలం బొగ్గు సరఫరాకు ఏడాదికి 800 కోట్లు అదనంగా అవుతుందని, రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, డిస్కంలు రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం లోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలను డిస్కంలకు చెల్లించాల్సి ఉందని, రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ఉందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగదీసిందని, దీంతో రోజు వారి విద్యుత్ మనుగడకు భారీగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్న వాటిని అధిగమించి నాణ్యమైన విద్యుత్‌ను అందించటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ అంశంపై మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలో 24 గంటల విద్యుత్‌ను అన్ని రంగాల వినియోగదారులకు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ తన స్టేట్ ఎనర్జీ అండ్ క్లైమెట్ ఇండెక్స్‌లో ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణలో విద్యుత్ పరిస్థితిని ఆయన వివరించారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్ సంస్థల ఆస్తులు 44,438 కోట్లు ఉంటే.. అప్పు 22,423 కోట్లు ఉండేదని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఆ అప్పులు 81,016 కోట్లు అవ్వగా.. ఆస్తుల విలువ 1,37,570 కోట్లకు పెంచామని వివరించారు. తెచ్చిన అప్పుతో ఎక్కడా నష్టం జరగలేదని.. ఆస్తులు పెంచామని వివరించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో పిల్లలకు పరీక్షలు వస్తున్నాయంటే.. పెద్దలకే పెద్ద పరీక్ష ఉండేదని గుర్తు చేశారు. పరీక్షలు వస్తున్నాయంటే.. కిరసనాయిల్ దేవులాడుకురావడం.. క్యాండిల్స్ కొనుక్కొచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఒకప్పుడు పల్లెల్లో నీళ్లు కావాలంటే బోరుబావుల దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అలా బోరుబావి దగ్గరికి పోయాక కరెంటు పోతే.. రెండు గంటలా మూడు గంటలా నాలుగు గంటలా ఎన్ని గంటలు అక్కడే ఉండాలో తెలియని పరిస్థితి ఉండేదన్నారు.

## తెలంగాణలో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి..)

మాస్కులు ధరించి అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచించింది. చలి జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. తూర్పు తీరం నుంచి బలమైన గాలుల కారణంగా గత 3, 4 రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. అటు, ఏపీలోనూ ఏజెన్సీ ప్రాంతాల్లో చలిపంజా విసురుతోంది. వాతావరణ మార్పులతో ఇప్పటికే చాలామంది జలుబు, దగ్గుతో సతమతమవుతుండగా కరోనా హెచ్చరికలు ఇప్పుడూ ప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ఒక్క హైదరాబాద్ లోనే 13 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా ఆస్పత్రులు జ్వర పీడితులతో నిండిపోయాయి. అయితే, చాలా ప్రాంతాల్లో ప్రజలు గాలులతో కూడిన చలి కారణంగా

బయటకు రావాలంటేనే జంకుతున్నారు. డిసెంబర్ మొదటి వారం నుంచి జలుబు, దగ్గు, జ్వర పీడితులు ఎక్కువయ్యారు. పదేళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్లు దాటిన వారు, గర్భిణులు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని స్పష్టం చేస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ సార్లు చేతులు కడుక్కోవాలని, తప్పనిసరైతే ప్రయాణాలు చేయాలని పేర్కొంటున్నారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శ్వాసలో ఇబ్బందులు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. పిల్లలు, వృద్ధులు ఉన్ని దుస్తులు ధరించాలని, ఇంటి లోపల వేడిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. తెలంగాణలో దాదాపు 8 నెలల తర్వాత గత మంగళవారం రాత్రి వైద్యారోగ్య శాఖ మరోసారి కొవిడ్ బులెటిన్ విడుదల చేసింది. ఈ బులెటిన్ ప్రకారం 402 పరీక్షలు నిర్వహించగా, కొత్త కొవిడ్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకూ 14 కేసులు యాక్టివ్ గా ఉన్నట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా కేసులు నమోదు కావడంతో పలు గేటెడ్ కమ్యూనిటీల్లో మాస్కులు, శానిటైజేషన్లు మళ్లీ ప్రారంభించారు. అలాగే, పలు కార్పొరేట్ సంస్థలు సైతం తమ ఉద్యోగులను కొవిడ్ ప్రోటోకాల్ పాటించేందుకు సిద్ధంగా ఉండాల్సిందిగా అలర్ట్ చేస్తున్నాయి. అటు, నగరంలోని గాంధీ, నల్లకుంట ఫీవర్, చెస్ట్ ఆస్పత్రులతో పాటు మరో 2 ఆస్పత్రుల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైన పీపీఈ కిట్లు, డిస్పోజబుల్ బెడ్ షీట్లు, మాస్కులు, శానిటైజర్లు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజూ భాగ్య నగరం నుంచి పలు రాష్ట్రాలకు రాకపోకలు సాగించేవారు అధిక సంఖ్యలో ఉంటారు. ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు ప్రయాణించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఏమాత్రం అనారోగ్య సూచనలున్నా ప్రయాణాలు మానుకోవాలని, వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేస్తున్నారు. మరోవైపు, రాష్ట్రంలో గత 3, 4 రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.సాధారణం కంటే అన్ని జిల్లాల్లోనూ సగటున ఒకట్రెండు డిగ్రీలు తక్కువగా నమోదైనట్లు చెప్పారు. సాయంత్రం నుంచి ఉదయం వరకూ చలి గాలుల కారణంగా చాలామందిలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. తేమ కారణంగా వాతావరణంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోయి చాలామందిలో శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు సంబంధిత సమస్యలు ఎక్కువయ్యాయి. అటు, పాడి పంటలకు సైతం చలి వాతావరణంతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. పాడి పశువుల్లోనూ పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు

## జెఎన్-1 ఉధృతం

(మొదటి పేజీ తరువాయి..)

కోలుకున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 19 మంది ఐసోలేషన్‌లో ఉండగా.. 54 మంది రిపోర్టులు రావాల్సి ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం నమోదవుతున్న కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయని నగరంలోని ఫీవర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ వెల్లడించారు. అయితే, ఈ కేసుల గురించి, కొత్త రకం కరోనా వైరస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. దీని నుంచి తప్పించుకోవడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. కొత్త వేరియంట్ రక్తపోటు (బీపీ), కిడ్నీ సంబంధిత జబ్బులు, ప్రెగ్నెంట్, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవాళ్లకు జేఎన్.1 వైరస్ సోకే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. కొవిడ్ వైరస్ రూపాంతరం చెంది జేఎన్.1గా మారిందని, ఇది చాలా వేగంగా వ్యాప్తి చెందుతోందని డాక్టర్ శంకర్ వెల్లడించారు. బుధవారం ఫీవర్ ఆసుపత్రిలో ఓపీకి వచ్చిన వారిలో నలుగురికి కరోనా పాజిటివ్ వచ్చిందని చెప్పారు. అయితే, అది కొత్త వేరియంట్ అయిన జేఎన్.1 అవునా, కాదా? అనేది తేలాలని చెప్పారు. రిపోర్టులు తమకు గాంధీ ఆస్పత్రి నుంచి రావాలని అన్నారు. జేఎన్.1 వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందితే ఉస్మానియా, గాంధీ, నీలోఫర్, ఫీవర్ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి ప్రత్యేక పడకలు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇప్పటికే దీనికి సంబంధించి తమకు మార్గదర్శకాలు ప్రభుత్వం నుంచి అందాయని అన్నారు. అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. ప్రస్తుతం పండుగల సీజన్ కాబట్టి, ప్రతి ఒక్కరూ మాస్కులు పెట్టుకొని జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ శంకర్ సూచించారు.

## దమ్ముంటే గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి..)

నేదునూరు, శంకర్‌పల్లిలో ఇప్పుడు ఆ ప్రాజెక్టులు పెడుతామని ప్రభుత్వం హామీ ఇవ్వాలి. ఇవాళ నోటికొచ్చినట్టు అవమానిస్తున్నారు. అక్కడ అక్బరుద్దీన్ ఒవైసీని, ఇక్కడ మేం మాట్లాడుతుంటే మమ్మల్ని సీఎం అవమానిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కాంగ్రెస్ పార్టీనే కారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నీళ్లు, బొగ్గు లేని రాయలసీమలో, బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రాలు నెలకొల్పుతారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో విద్యుత్ రంగ పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్ర, నిర్వాకాన్ని వైట్ పేపర్‌లో చాలా గొప్పగా స్పష్టంగా చెప్పింది. మాకు ప్రజలు 11 సార్లు అవకాశం ఇస్తే 2014 నాటికి ఆరు గంటల కరెంట్ మాత్రమే ఇచ్చామని, అంతటి అసమర్థత, చేతకానితనం మాది అని వారే ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు. కడపలో రాయలసీమ థర్మల్ పవర్ కేంద్రం పెట్టారు. అక్కడ బొగ్గు ఉందా..? నీళ్లు ఉన్నాయా..? విజయవాడలో బొగ్గు ఉందా..? ఇవాళ బాగా మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలోని నేదునూరు, చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లిలో ఆనాడు యూపీఏ ప్రభుత్వం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు నెలకొల్పుతామని భూసేకరణ చేశారు. టీఆర్ఎస్ పార్టీగా ఆనాడు ఒక్క దగ్గర ధర్నా చేయలేదు. ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ధర్నా చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న గ్యాస్ ఆధారిత కేంద్రాలు ఎందుకు పెట్టడం లేదు అని నిరసన వ్యక్తం చేశాం. బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రం ఎందుకు పెడుతారు..బొగ్గు, నీళ్లు లేని రాయలసీమలో ఎందుకు పెడుతారు..? అని నాడు తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా గట్టిగా కొట్లాడినం. నిరసనలు వ్యక్తం చేశాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## లోక్‌సభలో గట్టిగా కృషి చేద్దాం

- పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:**

లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా కలిసికట్టుగా పని చేద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్లతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేసిన బీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. నగరంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల నుంచి నిరాశ పడొద్దని సూచించారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. హామీలు అమలు చేసేలా కాంగ్రెస్‌పై ఒత్తిడి తీసుకువద్దామని పిలుపునిచ్చారు.

## ప్రేమ వైఫల్యంతో టెకీ ఆత్మహత్య

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:**

ప్రేమ విఫలం కావడంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అతను గచ్చిబౌలి పీజీ హాస్టల్‌లో ఉంటూ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఆత్మహత్యకి పాల్పడిన వ్యక్తి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన నాగ చక్రపాణి(28)గా పోలీసులు గుర్తించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నహాస్టల్ గదిలో సిలింగ్ ఫ్యాన్‌కు నాగ చక్రపాణి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమ విఫలం కావడంతోనే చక్రపాణి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హస్పిటల్‌కు తరలించారు. తండ్రి నాగశేషులు ఇచ్చిన ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

**నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-డిసెంబర్21:**

కరీంనగర్ సమీపంలోని నగునూరులో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. సాంఘీక సంక్షేమ కళాశలలో డిగ్రీ చదువుతున్న సృజన ఉరివేసుకొని చనిపోయింది. రాత్రి అందరితో కలిసి సరదాగా గడిపిన సృజన ఉదయం రోల్‌కాల్‌కు రాలేదు. ÷రిలిల్‌కాల్‌కు రాలేదని సృజన కోసం ఫ్రెండ్స్, సిబ్బంది వెతికారు. అన్ని రూములు వెతగ్గా తన క్లాస్‌రూమ్‌లోనే ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిది. అది చూసిన ఫ్రెండ్స్ సిబ్బంది షాక్ తిన్నారు. వెంటనే పోలీసులకు, పేరెంట్స్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇంతలో పేరెంట్స్ కూడా వచ్చారు. ఆమె మృతిపై తమకు అనుమానం ఉందని అంటున్నారు.



## 'అమ్మంటే..'

నా చిన్నతనములో చిన్నాన్నను అడిగా
అమ్మ అంటే ఏమిటి అని ...!
తల పైకెత్తి చెప్పాడు.. అమ్మంటే ఆదిపరాశక్తి అని
త్రిమూర్తులను లాలించిన మాతృమూర్తి అమ్మేనని
ఎదిగినాకొద్దీ ఒదిగి ఉండే అణుకువ కలిగిన దేవతని
ఆరోజు అనుకున్నా అమ్మంటే
అణుకువ కలిగి ఉండేలా చేసేదని..!

అక్కను అడిగా.. అమ్మ అంటే ఏమిటి అని!
నాకు చూపింది తనకు ప్రకృతిలో చూపిన వెలుగును.."
ఆరోజు అనుకున్నా.. అమ్మంటే తన కంట్లో కన్నీరు కారుస్తూ
పురిటి నొప్పులలో పురుడు పోసుకున్న ప్రాణానికి
వెలుగును పరిచయం చేసింది అమ్మేనని..!

పంతులు గారిని అడిగా.. అమ్మ అంటే ఏమిటీ అని..
వెలుగునిస్తున్న కొవ్వొత్తిని చూపించాడు..
ఆరోజు అనుకున్న కొవ్వొత్తిలా కరిగిపోతూ
నాన్న ఇస్తున్న భవిష్యత్తుకు భరోసాగా సగభాగమై
వెనుక ఉండి ముందుకు నడిపిస్తూ
వెలుగును చూపిస్తున్నది అమ్మేనని..!!
మంచి మనసున్న మాతృమూర్తి అని..!

పెద్ద పెద్ద వారు అమ్మ గురించి రాస్తుంటే
అర్థముందని పరమార్థముందని నేనైనా వేరెవరైనా ఒప్పుకొని
తీరాల్సిందేనని అప్పుడంటున్న సత్యాన్ని ఇప్పుడంటున్నా..!

నేను అమ్మగా మారకముందే.. అమ్మ గురించి తెలుసుకోకముందే
విధి వక్రించింది నా జీవితానికి అమ్మను దూరం చేసింది.
చెప్పుడు మాటలు విని మూడు నెలల పసికందుగా ఉన్నప్పుడు
వేరే వారికి ఇచ్చి వదిలించుకున్న నాన్న ఉన్నా లేకుండా చేసింది..
అన్ని తానై చిన్నాన్నను దగ్గర చేసింది...

ఇప్పుడు నన్నడగండి గర్వాంగా చెబుతాను
అమ్మ అంటే ఏమిటో..? అమ్మ ఉన్న అక్కలు, అన్నలెంతో
అదృష్టవంతులని, అవనిలోన భువని లోన ఏడేడు లోకాలలోన
ఎనలేని అభిమాన ధనులను కలిగి ఉన్నది
సృష్టికి పరిపుష్టినిచ్చేది అమ్మేనని
సకల చరా చర సృష్టిలోన అమ్మను మించిన దైవం లేదని..!



నాల్లం లహరిక ఖానాపురం
బీఫార్మసీ 3వ సంవత్సరం
(మహబూబాబాద్)

రచన:
మీ నాల్లం శ్రీనివాస్ (కవి)..
మహానగరంలో న్యూస్ ప్రతినిధి
చరవాణి: 9949639860.
గ్రామం : ఖానాపురం, తొర్రూర్, మహబూబాబాద్

# దూసుకొస్తున్న జేఎన్-1 వేరియంట్..

- అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చరిక
- ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశాలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్ 21:

దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం హెచ్చరికలు జారీచేసింది. తగు చర్యలు తీసుకోవాలని కోరింది. రాష్ట్రాలకు సాయం చేసేందుకు కేంద్రం సంసిద్దంగా ఉందని తెలిపింది. రాష్ట్రంలో కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. మంగళవారం నాలుగు కేసులు నమోదుకాగా, బుధవారం కొత్తగా ఆరు కరోనా కేసులు వెలుగు చూశాయి. ఇవన్నీ హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. ఈ నెల 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 14 కేసులు వెలుగు చూశాయి. ఇందులో 13 కేసులు హైదరాబాద్‌లో రాగా, ఒకటి కరీనంగర్‌లో నమోదైంది. వారందరూ ఇండ్లలోనే చికిత్స పొందుతున్నారు. ఇప్ప టివరకు మరణాలు నమోదు కాలేదని, ఒకరు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. జేఎన్-1 వేరియంట్‌తో కొవిడ్



ముప్పు ముంచుకొస్తున్న నేపథ్యంలో.. వైద్యశాఖకు సవాల్‌గా మారనున్నది. వైద్యారోగ్య శాఖలో మంత్రి మొదలు కీలక పదవులన్నింటిలో కొత్తవారే కొలువుదీరారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడగా, మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొవిడ్ సమయంలో పనిచేసిన అధికారులెవరూ ఇప్పుడు అందుబాటులో లేరు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సిబ్బందికి మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. వరుసగా ఆయన వైద్యాశాఖాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. తాజా పరిస్థితిఉలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొవిడ్ పరీక్షలు, చికిత్స పరికరాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎకడైనా కొరత ఉంటే టీఎస్ఎంఎస్ఐడీసీ నుంచి సమకూర్చుకోవాలని చెప్పారు. మాక్ డ్రిల్‌ను వెంటనే పూర్తిచేయాలని, దవాఖానల సన్నద్ధతకు సంబంధించిన వివరాలను కేంద్రానికి పంపాలని ఆదేశించారు. ఇన్‌ఫ్లుయెంజా మాదిరిగా శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు, జిల్లా స్థాయిలో విభాగాధిపతులు జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం విధిగా నమూనాలను ఉప్పల్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింట్స్ అండ్ దయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్‌డీ)కు పంపాలని తెలిపారు. శనివారం మరోసారి సమీక్ష నిర్వహిస్తానని మంత్రి వెల్లడించారు. ఽరాష్ట్రంలో ప్రస్తుతం తొమ్మిది యాక్టివ్ కేసులు ఉన్నట్టు మంత్రి దామోదర రాజనర్సింహకు అధికారులు తెలిపారు. బాధితుల్లో ఎవరికీ తీవ్రమైన లక్షణాలు లేవని, వారంతా ఇంట్లోనే ఐసోలేషన్‌లో కోలుకొంటున్నారని చెప్పారు. బుధవారం 319 కొవిడ్ పరీక్షలు నిర్వహించగా, ఐదుగురికి పాజిటివ్‌గా తేలిందని చెప్పారు. అంతకుముందు.. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మండవీయ అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. రాష్ట్రంలో కరోనా కొత్త వెరియంట్ జేఎన్-1 మహమ్మారి కట్టడికి ముందస్తు చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.

# విద్యుత్ సంస్థపై ప్రభుత్వం శ్వేతపత్రం

- సభలో ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి
- విద్యుత్ రంగంలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణ
- సభలో ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి
- యాదాద్రి, భద్రాద్రి,ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై విచారణ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వరుసగా రెండోరోజు విద్యుత్ సంస్థపై ప్రభుత్వం వ్వేతపత్రం విడుదల చేసింది. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క దీనిని ప్రవేశ పెట్టగా సభలో వాడీవేడీ చర్చ సాగింది. విద్యుత్ రంగంపై ప్రభుత్వం స్వల్పకాలిక చర్చను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. 30 పేజీల శ్వేతపత్రాన్ని సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా, ఉత్పత్తి గురించి తెలియజేయాలనే శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి నమ్మకమైన విద్యుత్ సరఫరానే వెన్నెముక అన్నారు. రవాణా, సమాచార రంగాలకు మనుగడకు విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రజల నాణ్యమైన జీవనశైలి సూచించేది కూడా విద్యుతేనని చెప్పారు.ప్రభుత్వం తీరును ఎండగడుతూనే గతంలో ఎలా విద్యుత్‌ను సరఫరా చేశామో అని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో గత ప్రభుత్వం అన వసరంగా అప్పులు చేసి సంస్థను నష్టాల్లోకి పూడుకుపోయేలా చేసిందని ప్రకటించింది. దీంతో విద్యుత్‌పై జ్యుడిషియల్ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ జరుగగా.. విద్యుత్‌పై మూడు అంశాలపై విచారణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వంపెలన్నారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. విద్యుత్ శాఖలో మూడు అంశాలపై జ్యుడీషియల్ విచారణకు తాము సిద్ధంగా ఉన్నా మన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాన్ని టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం పెలన్నారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. విద్యుత్ శాఖలో మూడు అంశాలపై జ్యుడీషియల్ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాన్ని టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నారని.. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంపై ఆనాడే తాము పోరాటం చేస్తే మార్షల్‌తో సభ నుంచి బయటకు పంపారన్నారు. ఛత్తీస్‌గడ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెప్తే ఆ ఉద్యోగికి డిమోషన్ ఇచ్చి మారుమూల ప్రాంతాలకు పంపారన్నారు. ఛత్తీస్‌ఘడ్ 1000 మెగావాట్ల ఒప్పందం చేసుకున్నారన్నారు. రూ.1362 కోట్ల భారం ఈ ఒప్పందం వల్ల ప్రభుత్వంపై భారం పడిందని తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశిస్తామని సీఎం తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్



ప్రాజెక్టు కాలం చెల్లిన సంస్థతో ఒప్పందం చేసుకున్నారన్నారు. ఇండియా బుల్స్ కంపెనీకి న్యాయం జరిగిందని... ప్రభుత్వానికి భారం పడిందని తెలిపారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీకి కాలం చెల్లినా దాన్ని ఉపయోగించి ప్రభుత్వానికి నష్టం చేశారన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి, యాదద్రి పవర్ ప్రాజెక్టు పై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలు భద్రాద్రి, యాదాద్రి పవర్ పాయింట్లపై అవినీతి జరిగిందని.. ఆ అవినీతిపై జ్యుడీషియల్ విచారణ చేస్తామన్నారు. భద్రాద్రి కాలం చెల్లిపోయిందని.. యాదాద్రి నుంచి ఒక్క మెగావాట్ల పవర్ ఉత్పత్తి చెయ్య లేదన్నారు. 24 గంటల కరెంట్‌పై అఖిల పక్షంతో నిజనిర్దారణ కమిటీ వేద్దామన్నారు.. జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలని మాజీ మంత్రి కోరిన కోరిక మేరకు విచారణ చేయాలని తాను ఆదేశాలిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ అంశంపై అంతకుముందు వాడీవేడీగా చర్చ సాగింది.

# తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా

- విద్యుత్ అంశంపై సభలో వాడీవేడీగా చర్చ
- పరస్పర విమర్శలు చేసుకున్న కాంగ్రెస్, బిఆర్ఎస్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, డిసెంబర్21:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ నెల 9వ తేదీన అసెంబ్లీ ప్రారంభమైంది. మొత్తం ఆరు రోజుల పాటు శాసనసభ సమావేశాలు కొనసాగాయి. ఈ ఆరు రోజుల్లో 26 గంటల 33 నిమిషాల పాటు సమావేశాలు కొనసాగినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. 19 మంది ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఈ సభలో రెండు అంశాలపై స్వల్పకాలిక చర్చలు జరిగాయి. డిసెంబర్ 21వ తేదీన నాటికి సభలో కాంగ్రెస్‌కు 64, బీఆర్ఎస్‌కు 39, బీజేపీకి 8, ఎంఐఎం 7, సీపీఐ తరపున ఒక ఎమ్మెల్యే ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన తొలి శాసనసభ సమావేశం ఇది. 20న ఆర్థిక పరిస్థితి, 21, విద్యుత్ రంగంపై శ్వేతపత్రాలను ప్రభుత్వం విడుదల చేసింది. దీనిపై సుదీర్ఘంగా చర్చ సాగింది. చివరి రోజు విద్యుత్‌పై వాడీవేడి చర్చ సాగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ బకాయిలు చెల్లించని వాటిలో సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ మొదటి మూడు స్థానాల్లో



ఉన్నాయని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బకాయిలు చెల్లించని ప్రాంతాల్లో మొదటి స్థానంలో సిద్దిపేట 61.37శాతం, రెండో స్థానంలో గజ్వేల్ 50.29శాతం, మూడో స్థానంలో హైదరాబాద్ సౌత్ 43 శాతంతో ఉన్నాయి. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు.. గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. హైదరాబాద్ సౌత్‌లో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ బకాయిలు చెల్లించే బాధ్యత తీసుకోవాలన్నారు.. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యుత్ కోతలే లేవన్నట్లు జగదీష్‌రెడ్డి మాట్లాడారు. రైతులు రోడ్డెక్కారా అని జగదీష్‌రెడ్డి అడిగారు. కామారెడ్డిలో సెప్టెంబర్1వ తేదీన సబ్ స్టేషన్లు ముట్టడి చేసి రైతులు నిరసన తెలిపిన సంగతి జగదీష్‌రెడ్డికి గుర్తుచేస్తున్నాను అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలోనే సూర్యాపేట జిల్లా నెరేడుచర్లలో రైతులు రోడ్డెక్కింది. కరెంటు సరిగా లేక పంటలు దక్కక కొమురయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నది బీఆర్ఎస్ పాలనలోనే. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆనాడు శ్రీశైలం విద్యుత్ సొరంగం బ్లాస్ట్ ప్రమాదంలో 9 మంది మరణించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గాలను సభలో ఎంఐఎం కనీసం ప్రస్తావించలేదు. తన పాత స్నేహితుడిని రక్షించుకునేందుకు అక్బరుద్దీన్ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారితో స్నేహం ఎంఐఎంకు మంచిది కాదు.. మైనార్టీల విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్దిని శంకించాల్సిన పనిలేదు. ఎన్టీఆర్ హయాం నుంచి కేసీఆర్ హయాం వరకు ఎవరు ఎవరితో దోస్తీ చేశారో అందరికీ తెలుసు. ఆ అంశంపై చర్చించాలంటే మరోసారి చర్చిద్దాం.. ఇప్పుడు విద్యుత్ రంగంపై శ్వేతపత్రంపై చర్చిద్దాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కాగా.... సీఎం రేవంత్‌రెడ్డి లెవనెత్తిన ప్రశ్నలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సమాధానమిస్తూ.. సిద్దిపేట, గజ్వేల్, ఓల్డ్ సిటీలో గెలువలేదని సీఎం అక్కసు వెళ్లగక్కారు. సిద్దిపేటలో బిల్లులు బకాయి ఉంటే వసూల్ చేయండి. కానీ ప్రజలను అవమానించకండి. మేము కాంగ్రెస్, టీడీపీతోనైనా తెలంగాణ కోసమే పొత్తు పెట్టుకున్నాం అని ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పారు. అయితే... సీఎం రేవంత్‌రెడ్డి లెవనెత్తిన ప్రశ్నలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందిస్తూ 2014వరకు 6గంటల కరెంట్ మాత్రమే ఇచ్చారు. శ్వేతపత్రంలో ప్రభుత్వమే ఈ విషయం చెప్పింది. 11 సార్లు కాంగ్రెస్‌ని గెలిపిస్తే వారి అసమర్థతను బయట పెట్టుకున్నారు. నేదునూరు, శంకర్‌పల్లికి గ్యాస్ అలకేషన్ చేయలేదు కాబట్టి అవి మేము టేక్ అప్ చేయలేదు. సీఎం మా మీద పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు అని కేటీఆర్ చెప్పారు. కాగా.. సభలో కేటీఆర్ మాట్లాడుతుండగా స్పీకర్ గడ్డం వినోద్ మైక్ కట్ చేశారు.కాగా... ఎంఐఎం నేతలు లెవనెత్తిన ప్రశ్నలకు బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ బాబ్రీ మసీదుపై పచ్చి అబద్దాలు మాట్లాడారు. అనవసరంగా బాబ్రీ మసీదు అంశం సభలో తేవద్దని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు సభలో వాడీవేడి చర్చ సాగింది.

# యథావిధిగా సింగరేణి ఎన్నికలు

## - ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన హైకోర్టు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్టు తీర్పుతో ఈనెల 27న సింగరేణి ఎన్నికలు యధావిధిగా జరుగనున్నాయి. సింగరేణి ఎన్నికలపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలని హైకోర్టును ప్రభుత్వం కోరింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన కారణంగా ఎన్నికలను డిసెంబర్ 27కు బదులు వచ్చే ఏడాది మార్చ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. ఇప్పటికే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. గత ప్రభుత్వ హయంలో పలుమార్లు వాయిదా కోరిన వైనాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఇక మళ్లీ వాయిదా వేయలేమని ధర్మాసనం తేల్చిచెప్పేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా సింగరేణి ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో అండర్ టేకింగ్ ఇచ్చారు కదా హైకోర్టు ప్రశ్నించింది. సింగరేణి ఎన్నికలు డిసెంబర్ 27 నే నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది.



# శ్వేత పత్రాలతో గెలుక్కుంటున్నారు: దానం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

సభలో శ్వేత పత్రాలు పెట్టి గెలుక్కున్నట్లు ఉందని... తమను గెలికి తిట్టించుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో చిట్‌చాట్‌లో దానం మాట్లాడుతూ.. సభలో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిందన్నారు. పథకాలు ఆలస్యంగా అమలు చేయడానికే శ్వేతపత్రం అని మొదలు పెట్టారన్నారు. ప్రభుత్వం అప్పులు బయటపెడితే భవిషత్ ఇబ్బంది అవుతుందన్నారు. హరీష్ రావు, కేటీఆర్‌కు మంత్రుల కౌంటర్ సరిపోవడం లేదన్నారు. ఇరిగేషన్‌పై హరీష్ ఉతికి ఆరేస్తరన్నారు. మంత్రులు అసలు విషయాలు చెప్పకుండా పైపై వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ పరిపాలనలో జాగ్రత్తగా వెళుతున్నారని.. సీఎం పదవి రేవంత్ చిరకాల వాంఛ అని అన్నారు. రేవంత్ .. అంత ఈజీగా వదులుకోరన్నారు. లక్ష్యం పెట్టుకుని.. రేవంత్ సీఎం అయ్యారని తెలిపారు. రెండేళ్ల క్రితమే కాంగ్రెస్ సీనియర్‌లు రిటైర్డ్ అవుతరు. నేనే సీఎం అని చెప్పాడు. మా ఎమ్మెల్యేలు కొందరు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుంది అనడం సరికాదు.. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని కేసీఆర్ కూడా చెప్పారని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.



# సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రద్దయింది. సీడబ్ల్యూసీ సమావేశాలలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ వెళ్లాల్సి ఉంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గురువారం ఉదయం ముఖ్యమంత్రి సభకు వచ్చి ఆ తర్వాత మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కానీ ఇప్పుడు ఆ పర్యటన రద్దయింది. సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితుడిగా ఉన్న దామోదర రాజనర్సింహ, ప్రత్యేక ఇన్వైటీ వంశీచంద్ రెడ్డి ఈ సమావేశాలకు హాజరు కానున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్న ఈ భేటీలో ఇటీవలి వివిధ రాష్ట్రాలలోని అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చించనున్నారని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుంచి రఘువీరారెడ్డి, పల్లంరాజు, కొప్పుల రాజు, సుబ్బరామిరెడ్డి పాల్గొననున్నారు.

# కుసుమ జగదీశ్వర్ సోదరుడి మృతి

## అన్న మృతి చెందిన ఆరు నెల్లకే గుండెపోటు

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-డిసెంబర్21:

ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత కుసుమ జగదీశ్వర్ సోదరుడు కుసుమ జయప్రకాశ్(50) గుండెపోటు తో మృతి చెందాడు. మల్లంపల్లి గ్రామానికి చెందిన ఆయన హైదరాబాద్‌లో నివాసముంటున్నాడు. బుధవారం సాయంత్రం గుండెపోటుకు గురికాగా కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన మల్లంపల్లికి తరలించి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జూన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. ఆరు నెలలు గడువక ముందే జగదీశ్వర్ ఏకైక తమ్ముడు జయప్రకాశ్ సైతం గుండెపోటుతో మృత్యువాతపడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.

# సాహితి ఇన్‌ఫ్రా ఆస్తుల అటాచ్ చేసిన ఇడి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్21:

సాహితి ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన స్థిరాస్తులను గురువారం ఈడీ ఎటాచ్ చేసింది. సాహితీ ఇన్ ఫ్రాటెక్ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమి టెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బి. లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ పూర్ణచంద్రారావు, వారి కుటుంబ సభ్యులకు చెందిన రూ. 161.50 కోట్ల ఆస్తులను సీజ్ చేసింది. 2022 డిసెంబర్ లో సాహితీ ఇన్ఫా గ్రూప్ ఎండీ లక్ష్మీనారాయణని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అమీన్ పూర్ లో ప్రీ లాంచ్ పేరుతో 2500 మంది కస్టమర్ల దగ్గర సాహితీ గ్రూప్ రూ.900 కోట్లు వసూలు చేసి వెంచర్ ని స్టార్ట్ చేయలేదనే అభియోగాలు ఉన్నాయి. దీనిపై కస్టమర్ల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాజెక్ట్ ఫెయిల్ కావడంతో 18 శాతం వడ్డీతో డబ్బులు తిరిగిస్తానని లక్ష్మీనారాయణ చెక్స్ ఇచ్చారు. చెక్కులు బౌన్స్ అవడంతో సీసీఎస్‌లో బాధితులు కాంప్లెయింట్ చేశారు.

# ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టారు: కడియం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, డిసెంబర్21:

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్‌లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారన్నారు. నెలకు 4 వేల భృతి హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు నిరుద్యోగ భృతి పై మాట మార్చి.. ఇవ్వడం లేదని అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటించారని కడియం తెలిపారు. రైతులు రెండు లక్షల రుణం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని.. ధాన్యానికి మద్దతు ధరతో పాటు రు.500 బోనస్ ఇస్తామన్నారని కడియం పేర్కొన్నారు. ఈ మూడు హామీలపై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు.

నేటి ఫోకస్ న్యూస్
శుక్రవారం 22, డిసెంబర్ 2023

# నేడు సలార్ విడుదల..






చాలాకాలంగా ఎదురు చూస్తున్న సలార్ నేడు విడుదల కాబోతోంది. అయితే ఉత్తరాదిలో డంకీ కారణంగా సలార్‌కు తక్కువ థియేటర్లు దక్కాయి. దీనిపై నిర్మాతలు మండిపడుతున్నారు. నేషనల్ మల్టీప్లెక్స్ చైన్స్ పీవీఆర్, ఐనాక్స్‌కు ప్రభాస్ నటించిన 'సలార్' టీమ్ నుంచి భారీ షాక్ తగిలింది. ఉత్తరాదిలో షారుక్‌ఖాన్ నటించిన 'డంకీ' చిత్రానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో దక్షిణాది విషయంలో ఝలక్ ఇచ్చారు. నార్త్‌లో 'సలార్'కు అన్యాయం చేయాలని చూస్తే సౌత్ ఇండియాలో సినిమాను ఇచ్చేది లేదని ప్రభాస్ దర్శక నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు కొట్టినట్లు చెప్పడంతో పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి గట్టి షాక్ తగిలింది, అసలు విషయంలోకి వెళ్తే..ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వహించిన 'సలార్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. షారుక్‌ఖాన్ నటించిన డంకీ దాని కంటే ఒక్క రోజు ముందు గురువారం విడుదలైంది. నార్త్ ఇండియాలో ఆ సినిమాకు పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్ సంస్థలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అధిక సంఖ్యలో థియేటర్లు ఏర్పాటు చేశాయి. ప్రభాస్ కంటే షారుక్‌ఖాన్ కు ఎక్కువ స్క్రీన్స్ ఇవ్వడానికి ప్లాన్ చేశారు. దాంతో ప్రభాస్ నిర్మాతలు వాళ్లకు షాక్ ఇచ్చేలా ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణల్లో 'సలార్' బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. అయితే... బుక్ మై షో, పేటీఎం వంటి టికెట్ బుకింగ్ యాప్స్ ఓపెన్ చేసి చూస్తే! పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లో బుకింగ్ ఓపెన్ కాలేదు. ఎందుకంటే... ఉత్తరాది రాష్ట్రాల్లో తమ సినిమాకు తక్కువ ఇస్తామని చెప్పినందుకు, దక్షిణాది రాష్ట్రాల్లో కూడా వాళ్ళకు సినిమా ఇవ్వడం మానేశారు. పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి వాళ్ళ స్క్రీన్స్ లో సినిమా విడుదల చేయమని చెప్పేశారు. ఉత్తరాదిలో ప్రభాస్ కంటే షారుఖ్ ఖాన్, దర్శకుడు రాజ్ కుమార్ హిరాణీకి అభిమానులు ఎక్కువ. నార్త్ ఇండియాలో వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి అక్కడ ప్రయారిటీ ఇవ్వాలని భావించిన పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యం సౌత్ ఇండియాలో పెద్ద మార్కెట్ మిస్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సలార్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఉన్నా రు. కేరళలో 'బాహుబలి 2' రికార్డులను ఈ సినిమా బ్రేక్ చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. 'కెజియఫ్'తో ఇండియాలో స్టార్ దర్శకుడిగా ప్రశాంత్ నీల్ గుర్తింపు తెచ్చుకున్నారు. కన్నడలో ఆయన నంబర్ వన్ దర్శకుడు. తెలుగులో ప్రభాస్ మార్కెట్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు.. దక్షిణాదిలో 'సలార్'కు పోటీ లేదు. ఆ సినిమా ఏ థియేటర్లలో ఉంటే ఆ థియేటర్లకు ప్రేక్షకులు వెళ్తారు. దీంతో పీవీఆర్, ఐనాక్స్, మిరాజ్ మల్టీప్లెక్స్ చైన్‌కు లాసు తప్పదు. ఇదంతా తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు డంకీ చిత్రం గురించి ట్రోలింగ్ మొదలుపెట్టారు. అక్కడ షార్‌క్ అయితే... ఇక్కడ ప్రభాస్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# దళపతి 68వ చిత్రం టైటిల్ ఖరారు కాలేదు..

## చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పష్టీకరణ



విజయ్ హీరోగా వెంకట ప్రభు దర్శకత్వంలో 'దళపతి 68' చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే! మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభుదేవా, లైలా, స్నేహ ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రం టైటిల్ విషయంలో కొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పందించారు. దళపతి 68'కు సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిల్లో నిజం లేదు. మీరంతా మా సినిమాపై చూపిస్తోన్న అభిమానానికి థ్యాంక్స్. వెంకట ప్రభు ఓ కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారు. 'బాస్', 'పజిల్' అనే టైటిల్స్ ఈ సినిమాకు సంబంధించినవి కావు. మా సినిమా టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తాం. అప్పటి వరకూ వెయిట్ చేయండి' అని ట్వీట్ చేశారు అర్చన కల్పతి. ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ అధినేత అర్చన కల్పతి. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ చిత్రంలో విజయ్ డ్యూయల్ రోల్ చేయనున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం విదేశాల్లో షూటింగ్ జరుగుతోంది. ఇందులో విజయ్ వింటేజ్ లుక్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఆ కాలంలో తను ఎలా ఉండేవాడో అచ్చంగా అలాగే కనిపించడానికి 'డీ ఏజ్‌నింగ్ టెక్నాలజీ' వాడుతున్నారని కోలీవుడ్ మీడియా చెబుతోంది.

# యాత్ర-2కి శ్రీకారం




తెలుగు సినిమా పరిశ్రమలో గత కొంత కాలంగా వరుస బయోపిక్స్ వస్తున్నాయి. పలువురు సినీ తారలతో పాటు క్రీడా, రాజకీయ ప్రముఖుల జీవిత కథల ఆధారంగా చిత్రాలు తెరకెక్కుతున్నాయి. వీటిలో చాలా బయోపిక్స్ మంచి విజయాలను అందుకున్నాయి. అలాంటి వాటిలో 'యాత్ర'దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కింది. మహి వి రాఘవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2019 ఎలక్షన్స్ ముందు విడుదల అయ్యింది. ఈ మూవీ మంచి విజయాన్ని అందుకోవడంతో పాటు వైఎస్ జగన్ కు బాగా కలిసి వచ్చింది. యాత్ర' మంచి సక్సెస్ అందుకోవడంతో వైఎస్సార్ తనయుడు, ఆంధ్రప్రదేశ్ తాజా ముఖ్యమంత్రి జీవిత కథ ఆధారంగా సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ మహి వీ రాఘవ్. 'యాత్ర 2' పేరుతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో జీవా జగన్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'యాత్ర 2' టైటిల్, మోషన్ పోస్టర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. వైఎస్ అభిమానులతో పాటు సినీ అభిమానుల నుంచి మంచి ఆదరణ లభించింది. గురువారం ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బర్త్ డే కావడంతో 'యాత్ర 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీకి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో వైఎస్సార్‌గా మమ్ముట్టి కనిపించగా.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగా జీవా దర్శనమిచ్చాడు. ఈ పోస్టర్‌ను చూసి వైఎస్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక 'యాత్ర 2' సినిమా వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత నుంచి మొదలవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రను మెయిన్ గా చూపించబోతున్నట్లు సమాచారం. పాదయాత్రతో మొదలై, ముఖ్యమంత్రి అయ్యే వరకు ఈ సినిమా కథ కొనసాగనుందట. అంతేకాదు, జగన్ పాలనలో ప్రజలు ఎలా ఉన్నారు అనేది కూడా టచ్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో జగన్ మీద ప్రతిపక్షాల కుట్రలను కూడా ఈ చిత్రంలో హైలెట్ చేయబోతున్నారట. యాత్ర 2' చిత్రాన్ని త్రి ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. 'యాత్ర' సినిమా ఫిబ్రవరి 8, 2019లో విడుదలకాగా, 'యాత్ర 2' ని కూడా అదే రోజు అంటే ఫిబ్రవరి 8, 2024న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

